
## అలర్ట్ గా ఉన్న హన్వాడ పోలీస్లు



జనవాహిని న్యూస్ ( ప్రతినిధి) మే 19 :- మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో రాత్రి సమయంలో వాహనదారులు మత్తు పదార్థాలు సేవించి అనేక రకాలుగా యాక్సిడెంట్లు ప్రమాదాలు కుటుంబ కలహాలు జరుగుతుండడంతో వైన్స్ యాజమాన్యంపై వాహనదారులకు చట్టపరంగా మత్తు సేవించిన వారికి ఫైన్లు వేయడం జరుగుతుంది అయితే యువత మత్తుకు బానిస కాకుండా ఉండాలని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి లేదంటే చాలా ప్రమాదకరం మీరు కాకుండా మీకు ఎదురుగా వచ్చే వారికి కూడా సమస్యగా ఉంటుంది కావున రోడ్డుపై హెల్మెట్ లేకున్నా ద్విచక్ర వాహనంపై ఇద్దరి కంటే ఎక్కువ ఉంటే కూడా చలానాలు వేయడం జరుగుతుంది కాబట్టి ఎవరైనా చట్ట పరంగా శిక్షించడం జరుగుతుంది కాబట్టి ఎవ్వరు కూడా ఇలాంటి తప్పులు చేయరని మేము భావిస్తున్నాం అని హన్వాడ పోలీసులు వాహనదారులకుహెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి





జనవహిణి చిగురుమామిడి మండల ప్రతినిధి మే 19 :- భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఈరోజు రేకొండ గ్రామంలో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కి చిగురుమామిడి మండలం అన్ని గ్రామాల కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేసిన మూలంగా ఈరోజు హుస్నాబాద్ నియోజకవర్గంలోనే చిగురుమామిడి మండలంలో భారతీయ జనతా పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చే అవకాశం ఉంది. కష్టపడి పనిచేసిన చిగురుమామిడి మండల నాయకులు కార్యకర్తలకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీ సత్తా చాటాలని అన్నారు.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంపత్ మాట్లాడుతూ గుజ్జ శ్రీనివాస్ దేశం కోసం ధర్మం కోసం అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ ఈరోజు మనకు నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ గా రావడం మన అందరి అదృష్టం వారు నియోజకవర్గ వ్యాప్తంగా అదేవిధంగా చిగురుమామిడి మండలంలో కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఏ విధంగా ఓట్లు రావాలని చెప్పి కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీటీసీ,బిజెపి సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ చిగురుమామిడి మండలానికి ఎన్నికల కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తూ ఎక్కడ కూడా ఇలాంటి ఇబ్బంది జరగకుండా ప్రతి ఒక్కరిని సమానవ్యపరుస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో చిగురుమామిడి మండలంలో బండి సంజయ్ కి భారీ మెజార్టీ వచ్చే విధంగా ప్రదీప్ కుమార్ పనిచేయడం మన అందరి అదృష్టం అని మాట్లాడినరు. సమావేశానంతరం మండల కమిటీ నాయకులు అందరూ కలిసి పార్లమెంటు ఎన్నికల్లో మనకు దిశ నిర్దేశం చేసిన నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్స్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి,గుజ్జ శ్రీనివాస్ కి,మండల ఎన్నికల కోఆర్డినేటర్ అమరగానీ ప్రదీప్ కి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, పడాల శ్రీనివాస్ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు గందె చిరంజీవి భీమర లక్ష్మణ్ జంగ శ్రీనివాస్ రెడ్డి పోలోజు వెంకటేశ్వర్లు సదా చారి కాసాని సతీష్ శ్రీమంతుల వెంకటస్వామి కలవల సంపత్ రెడ్డి దాసరి సాగర్ రెడ్డి బొమ్మగాని మధుసూదన్ కొంకటి లక్ష్మణ్ తదితరులుహో పాల్గొన్నారు.

## సుందరగిరి లో ఘనంగా పోచమ్మ బోనాలు



జనవహిణి చిగురుమామిడి మండల ప్రతినిధి మే 19 :- చల్లగా చూడు పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున ఆదివారం బోనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు ప్రతి గడప నుండి మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పులు, శివసత్తుల పూనకాల మధ్య గ్రామ శివారులోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని గొడ్డు గోదా సల్లంగా ఉండాలని అమ్మవారిని కోరారు.ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పోచమ్మ తల్లికి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో మున్నూరు కాపు సంఘం సభ్యులంతా ఐక్యతతో ఉంటూ భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పత్తెం వీరస్వామి,తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మండల ఉపాధ్యక్షుడు చిట్టెంపల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తులాల కనకయ్య,కార్యదర్శి తులాల సుధాకర్,కోశాధికారి సుంకరి శ్రీనివాస్,జర్నలిస్టులు పత్తెం శ్రీనివాస్,పత్తెం రమేష్,కార్యవర్గ సభ్యులుఆకులరాజు,బొగ్గుల సంతోష్,చిల్ల వెంకటేశ్వర్లు,ఆవుల వెంకటనారాయణ,సత్యం,రాయమల్లు,పత్తెంరవీందర్,మిడివేల్లి వెంకటయ్య,శ్రీమూర్తి సాయిరెడ్డి,శ్రీమూర్తి అశోక్,తుల్లైల వెంకటేశ్వర్లు,శ్రీమూర్తి శ్రీనివాస్, గంగిపల్లి శ్రీధర్,పత్తెం శ్రీనివాస్,గంగిపల్లి సురేష్, పత్తెం శ్రీకాంత్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంసెట్ ఫలితాల్లో బీసీ గురుకులాలు మంచి ఫలితాలు







(జనవహిణి బ్యూరో భానుబాబు) :- **సాధించడం పై హర్షం వ్యక్తం చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

- **ఎంసెట్ ఫలితాల్లో 369 వ ర్యాంక్ సాధించిన స్ఫూర్తి**
- **బీసీ గురుకుల విద్యార్థుల విజయఢంకా**
- **అగ్రికల్చర్ లో పదివేల లోపు ర్యాంకులు సాధించిన 29 మందిహౌబాలికలు, 4గురు బాలురు**
- **ఇంజనీరింగ్హౌవిభాగంలో పదివేల లోపుహౌర్యాంకులు సాధించిన ఇద్దరు బాలికలు, 5 గురు బాలురు**
- **అర్హత సాధించిన విద్యార్థులను అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్.**

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ఎంసెట్ 2024 ఫలితాల్లో మహాత్మా జ్యోతి బాపూలేహౌ బీసీ గురుకుల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విజయఢంకాహౌమోగించారు. అగ్రికల్చర్ విభాగంలో స్ఫూర్తి 369వ ర్యాంక్ సాధించింది.హౌఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ కోర్సుల ప్రవేశ్శానికి నిర్వహించే ఎంసెట్ పరీక్షలో అగ్రికల్చర్ విభాగంలో అత్యధిక మంది విద్యార్థులు ర్యాంక్ లు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో మొత్తం 145 మంది బాలికలు పరీక్ష రాయగా వారిలో 114 మంది అరత సాధించారు.హౌస్ఫూర్తి 369 ర్యాంక్ సాధించిహౌబీసీ గురుకుల బాలికల ప్రతిభను నిరూపించింది.హౌఐదువేల లోపు ర్యాంక్ లుహౌ12 మంది, పదివేల లోపు ర్యాంక్ లు 29 మంది బాలికలు సాధించారు. బి. నాగలక్ష్మి (2021), ఎ. శిరిషహౌ 2547),హౌ బి.అనుష(3181), దివ్య(3224), బి. హర్షిత(3228), జి. మోనిక(3685), ఎ. ప్రవల్లిక(4170) ఎ. రమ్య(4480) సాత్విక(4732), రిషిత(4786), నిఖిత(4861) ఐదువేల లోపు ర్యాంక్ లు సాధించారు.హౌఅగ్రికల్చర్ విభాగంలోహౌ25 మంది బాలురు పరీక్ష రాయగా వారిలో నలుగురు బాలురు జి. క్రాంతి కుమార్ (3735) ర్యాంక్ సాధించారు.హౌక ఇంజనీరింగ్హౌవిభాగంలో 276 మంది బాలికలు పరీక్ష రాయగా వారిలో ఇద్దరు పదివేల లోపు ర్యాంక్ సాధించారు. 191 మంది అర్హత సాధించారు.135 మంది బాలురు పరీక్ష రాయగా వారిలోహౌ మంది బాలురు పదివేల లోపు ర్యాంక్ లు సాధించారు.హౌ107హౌమంది క్వాలిఫైహౌయ్యారు.హౌచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులు మరిన్ని ర్యాంక్ లు సాధించేలాహౌన్నత నాణ్యతా ప్రమాణాలతో విద్యనుహౌందించాలని, విద్యార్థులు మరింత కష్టపడి మంచి ర్యాంక్ లు సాధించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఇప్పటికే గ్రీన్ చానెల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లించే విధంగా తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.. బీసీ గురుకుల పాఠశాలలకు ,హాస్టల్ లకు పక్కా భవనాలు నిర్మించేందుకు ఇప్పటికే క్యాబినెట్ అందించిందన్నారు. బీసీ గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించి వారు మరిన్ని ర్యాంకులు సాధించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు..బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో గురుకులాలు పనిచేస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఐఎఎస్ అన్నారు. 369ర్యాంక్ లు సాధించిన స్ఫూర్తిని, ఇతర విద్యార్థులను, బోధనా సిబ్బందిని ఆయన అభినందించారు. ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను మహ్మాతా జ్యోతి బా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులుహౌ అభినందించారు.

## బీరు అడిగితే పిడిగుద్దులు గుద్ది మరణకాండను సృష్టించిన వైన్స్ యాజమాన్యం



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) మే 19 :- మహబూబ్నగర్ జిల్లా పరిధిలోగలబండమీదిపల్లి లో మల్లికార్జున వైన్స్ దగ్గర శ్రీకాంత్ యాదవ్ పై జరిగిన గొడవ కారణంగా 25 ఏప్రిల్ నాడు బాధితుని తల్లి మల్లికార్జున వైన్స్ యాజమాన్యంపై కంప్లీట్ 14వ తేదీన ఇవ్వగా అట్టి గొడవకు సంబంధించి ఎనిమిది మందిని పోలీసు వారు అరెస్టు చేయడం జరిగింది అయితే ఈ గొడవ శ్రీకాంత్ అనే యువకుడిని వైన్స్ యాజమాన్యం పిడి గుద్దులు. కర్రలతో కొట్టడం ద్వారా అతనికి బాగా దెబ్బలు తగలడంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించడం జరిగింది అయినా మే 14న అతను చనిపోవడం వలన ఇట్టి ఘటనకు సంబంధించిన వ్యక్తులను ఎనిమిది మందిని పోలీస్ సిబ్బంది అరెస్టు చేసి రిమాండ్కు పంపడం జరుగుతుంది అయితే ఇంత పెద్ద ప్రాబ్లం రావడానికి చిన్న తగాదాలు మాత్రమే ఇలాంటివి జరిగినప్పుడు నలుగురు కలిసి మాట్లాడటం ద్వారా ఎటువంటి ప్రాబ్లం రాకుండా ఉంటుంది అయితే ఏమి జరిగినా ఎవరు కూడా చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకోరాదు. అది చట్టపరంగా నేరం గా భావించి వారిపై తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు మత్తు కు దూరంగా ఉండాలని మహబూబ్నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ చెప్పడంహౌ జరిగింది.